# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 325 | హైదరాబాద్ | సోమవారం | 12-05-2025 | పేజీలు: 08 | వెల 4/-



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


## రిజిస్ట్రేషన్ కు ఇక నో వెయిటింగ్

- ఈ రోజు నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్
- రద్దీ కార్యాలయాల్లో సిబ్బంది నియామకాలు
- వచ్చే నెలలో స్లాట్ బుకింగ్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2

## హైదరాబాద్ మెట్రో రైల్ కు మరో అరుదైన గౌరవం

హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యయన పత్రం ప్రచురణ

మెట్రో సాధించిన విజయాలను ప్రస్తావించిన హార్వర్డ్



2

## 1719 కిలోమీటర్లు.. రూ.38 వేల కోట్లు

భారతమాల పరియోజన కింద కేంద్రం కేటాయింపులు

2014 నుంచి జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.31 వేల కోట్లు

2722 కిలోమీటర్ల నిర్మాణం, 2526 కిలోమీటర్ల అప్ గ్రేడ్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2






2

## ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా

# 'ఆపరేషన్ సిందూర్'

కరాచీతో సహా అనేక టార్గెట్‌లను ఫిక్స్ చేశాం..

ఉగ్రదాడి తర్వాత 96 గంటల్లోనే వ్యూహాలతో సిద్ధం..

ఆపరేషన్ సిందూర్‌పై వైస్ అడ్మిరల్ ఎఎన్ ప్రమోద్..

## రేపు 'పాలిసెట్'

పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఎగ్జామ్

276 కేంద్రాలు..

1,06,716 మంది అభ్యర్థులు

నిమిషం నిబంధన అమలు



3



## పోలీసుల దిగ్భంధనంలో నాగార్జున సాగర్

3

నేడు రానున్న ప్రపంచ అందగత్తెలు

భారీ భద్రతా ఏర్పాట్లు

చేసిన ఉన్నతాధికారులు



## తెలంగాణ నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు

సీతారామకు అనుమతులు లేవు అని అవగాహన లేక అబద్ధాలు

సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం, హైడ్రాలజీ అనుమతులు

కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతో మభ్యపెడుతోంది

2018లో బీఆర్ఎస్ సీడబ్ల్యూసీకి డీపీఆర్ సమర్పణ

2021లో 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోదం

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 6.74 లక్షల ఎకరాల సాగు, తాగునీరు

2

పరిశ్రమలకు నీటి కోసం సీతారామ ప్రాజెక్టు రూపకల్పన

నాడు పదవుల కోసం నీటిదోపిడీని అడ్డుకోలేదు

నేడు తెలంగాణ నీటి హక్కులను కాంగ్రెస్ ఆంధ్రాకు తాకట్టు



## ఈఏపీసెట్ లో బాలుర హవా

ఇంజినీరింగ్ టాప్ టెన్ లో ర్యాంకులు వారివే..

అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్ టెన్ లో ఒక్క అమ్మాయే..

ఇంజినీరింగ్ విభాగం టాపర్ గా ఏపీ విద్యార్థి

ఓవరాల్ గా ఉత్తీర్ణతలో అమ్మాయిల పైచేయి



2

# తెలంగాణ నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు

- సీతారామకు అనుమతులు లేవు అని అవగాహన లేక అబద్దాలు
- సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం, హైడ్రాలజీ అనుమతులు
- కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతో మభ్యపెడుతోంది
- 2018లో బీఆర్ఎస్ సీడబ్ల్యూసీకి డీపీఆర్ సమర్పణ
- 2021లో 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోదం
- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 6.74 లక్షల ఎకరాల సాగు, తాగునీరు
- పరిశ్రమలకు నీటి కోసం సీతారామ ప్రాజెక్టు రూపకల్పన
- నాడు పదవుల కోసం నీటిదోపిడీని అడ్డుకోలేదు
- నేడు తెలంగాణ నీటి హక్కులను కాంగ్రెస్ ఆంధ్రాకు తాకట్టు

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**



సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నా కాంగ్రెస్ మాత్రం తెలంగాణ ప్రజలను తప్పుడు ప్రచారంతో మభ్య పెడుతున్నదని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా ఆదివారం ఖండించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుకు తీసుకున్న అనుమతులకు సంబంధించి కాపీలను పోస్టు చేశారు. అబద్ధాలే ఆధారంగా అధికారంలోకి వచ్చి కాంగ్రెస్, ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని హరీష్ రావు విమర్శించారు. ఏడాదిన్నర పాలనలో కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేని కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ సాధించిన సాగునీటి విజయాలను తమ ఘనతగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్ట్ దగ్గర ఫొటోలకు పోజులిచ్చి, అదే ప్రాజెక్టుపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు ఇవ్వడం మా తపన, ఫొటోలకు పోజులివ్వడం మీ ఘనతని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారిన తెలంగాణ నేలని బీఆర్ఎస్ పాలనలో సస్యశ్యామలం చేశామన్నారు.

'నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యం ఏలుతుంది' అనే ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుందన్నారు. కాంగ్రెస్ చెబుతున్న ప్రతి అబద్ధానికి ఆధారాలతో సహా నిజాన్ని ప్రజల ముందుంచడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. 2018 అక్టోబర్ 30న డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ని బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి అందజేసిందన్నారు. 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే 113.795 టీఎంసీల నీళ్లు ప్రతిపాదిత సీతారామ ప్రాజెక్టు కు అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ హైడ్రాలజీ విభాగం నిర్ధారించిందని తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 70.4 టీఎంసీల నీటిని వినియోగించి 6.74 లక్షల ఎకరాలకు సాగు నీటిని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఇవ్వవచ్చని, తాగునీరుతోపాటు పారిశ్రామిక అవసరాలకు వాడుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం 2021లోనే నిర్ధారించిందని వెల్లడించారు. ఇంత స్పష్టంగా సెంట్రల్ వాటర్ కమిషన్, హైడ్రాలజీ అనుమతులు ఉన్న సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని, ప్రాజెక్టుకు అనుమతులు లేవని మాట్లాడడం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు ప్రచారాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. మరోసారి తెలంగాణ నీటిని అప్పనంగా కిందకు వదులుతూ రాష్ట్ర ప్రయోజనాలను ఏపీ కి తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ వంటి ప్రాజెక్టులు తెలంగాణకు నష్టం కలిగించి ఆంధ్రాకు లాభం చేకూర్చేలా చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా? అని నిలదీశారు. ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ హెడ్ వర్క్ ఆంధ్రాలో పెట్టి, శాశ్వతంగా తాళం వేసింది మీరే కదా? రాజీవ్ సాగర్ పైప్‌లైన్ కిన్నెరసాని వన్యప్రాణి కేంద్రం గుండా వేసి, అనుమతులు రాకుండా చేసింది మీరే కదా? అని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలే నాడు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసి, పనులు నిలిపివేశారన్నారు. పర్యావరణ అనుమతులు రావడానికి కూడా అడ్డుపడ్డారు. కేంద్రం ఆటంకాలు, కాంగ్రెస్ కుట్రలను ఛేదించి 90 శాతం పనులను పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. 'అనుమతులు లేవు' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడడం ఆయన అవగాహన రాహిత్యమే అన్నారు. టీఏసీ తప్ప అన్ని అనుమతులు పూర్తి చేశామని, అధికారులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకోవాలని సూచిస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞంలో ధనదాహంతో కళ్ళు మూసుకుని తెలంగాణ రైతులను అన్యాయం చేశారని, ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని ఆంధ్రాకు తాకట్టు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రజలు గ్రహిస్తున్నారని హరీష్ రావు అన్నారు. ప్రతీ అంశం పై బీ ఆర్ ఎస్ పాలన పై దుమ్మెత్తి పోయడం కాకుండా మిగిలిపోయిన ప్రాజెక్టు పనులను చిత్తశుద్ధితో పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ ని కోరారు.

## హైదరాబాద్ మెట్రో రైల్ కు మరో అరుదైన గౌరవం

- హార్వర్డ్ యూనివర్శిటీ అధ్యయన పత్రం ప్రచురణ
- మెట్రో సాధించిన విజయాలను ప్రస్తావించిన హార్వర్డ్

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**

పట్టణీకరణ వేగంగా జరుగుతున్న హైదరాబాద్ మహానగరవాసులకు ఆధునిక రవాణా వ్యవస్థగా సేవలందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలుకు మరో అరుదైన గౌరవం దక్కినట్లు హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్వీఎస్ రెడ్డి ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన హార్వర్డ్ యూనివర్శిటీ మెట్రో రైలుపై అధ్యయన పత్రం ప్రచురించినట్లు, అందులో హైదరాబాద్ మెట్రోరైలు సాధించిన విజయాలను ప్రధానంగా ప్రస్తావించినట్లు వెల్లడించింది. అంతేగాక, గతంలో ఐఎస్ బీ, కొద్ది రోజుల క్రితం స్టాన్ ఫర్డు సంస్థలు ప్రాజెక్టును అభినందించగా, ఇపుడు హార్వర్డ్ యూనివర్శిటీ మెట్రో రైలుపై అధ్యయన ప్రతం ప్రచురించటంతో ప్రాజెక్టుకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించినట్టయింది. అంతర్జాతీయంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యాలయాలు సైతం హైదరాబాద్ మెట్రో రైల్ విజయాలను తమ విద్యార్థుల అధ్యయనానికి పరిశోధనా పత్రాలుగా ప్రచురించినట్లు హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్వీఎస్ రెడ్డి ప్రకటనలో వెల్లడించారు. పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ (పీపీపీ) ప్రాతిపదికన మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు మెట్రో రైలు అంటూ హార్వర్డ్ యూనివర్శిటీ పరిశోధన పత్రంలో స్పష్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఒక నూతన ఒరవడిని సృష్టించిందని కూడా విశ్వవిద్యాలయం పేర్కొనటం మెట్రోరైలు ప్రాజెక్టు గొప్పతనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ఈ ప్రాజెక్టు కాగితాలపై ప్రతిపాదనలుగా ఉన్నస్థాయి నుంచి ఫీల్డు లెవెల్ లో స్థల సేకరణ, సరి కొత్త ఇంజనీరింగ్ నైపుణ్యత కు సంబంధించి అనేక సవాళ్ళను అధిగమిస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు తీసుకెళ్తున్న తీరును కూడా ప్రచురణ పత్రంలో పేర్కొన్నట్లు ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

హైదరాబాద్ లో ఉన్న ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐ ఎస్ బీ) ప్రొఫెసర్లు, పరిశోధకులు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు స్థాపనకు అంకురించిన ఆలోచనలు, దానిని అమలు చేసిన తీరు ను హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఒక కేస్ స్టడీగా ఎన్నుకుని, తన ప్రతిష్టాత్మకమైన బిజినెస్ జర్నల్ లో ప్రచురించినట్లు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. 2006లో ఎన్వీఎస్ రెడ్డి నగర రవాణా సమస్యలను పరిష్కరించేందుకు మెట్రో ప్రాజెక్టు ఆలోచన చేశారని, ఈ ప్రాజెక్టు ప్రతిపాదనల రూపకల్పన మొదలుకుని మేటాస్ కన్సార్టియం పతనం, రీ టెండర్ల ప్రక్రియ, భూసేకరణ సమస్యలు, అనేక రకాల ఆందోళనలు, రాజకీయ ఒడిదుడుకులు వంటి అనేక అడ్డంకులను అధిగమించి, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో కూడిన మెగా ప్రాజెక్టుగా అవతరించిందని పేర్కొన్నట్లు తెలిపారు. హైదరాబాద్ కి మెట్రో రైల్ ఆవశ్యకతను, ఆ అవసరాన్ని ఆచారణాత్మకంగా ఆయన ఏ విధంగా అమలు చేశారో విశ్వవిద్యాలయం తన ప్రచురణ ప్రత్రంలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజా రవాణా వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకువచ్చారని పేర్కొన్న విశ్వవిద్యాలయం భూసేకరణ సమస్యలు, వివిధ ప్రభుత్వ శాఖల ఆమోదాలు, రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక సవాళ్లు వంటి అనేక సమస్యలను సమర్థ నాయకత్వం తోనే ఈ ప్రాజెక్టు అధిగమించిందని కూడా పేర్కొన్నట్లు వెల్లడించారు. సమర్థమైన ప్రణాళికలు, సున్నితమైన చర్చల ఫలితంగానే హైదరాబాద్ మెట్రోను ప్రపంచ స్థాయి ప్రాజెక్టుగా పేరు తెచ్చుకున్నట్లు విశ్వవిద్యాలయం గుర్తించినట్లు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

## రిజిస్ట్రేషన్ కు ఇక నో వెయిటింగ్

- ఈ రోజు నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్
- రద్దీ కార్యాలయాల్లో సిబ్బంది నియామకాలు
- వచ్చే నెలలో స్లాట్ బుకింగ్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**

ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు వచ్చే కొనుగోలుదారులు, అమ్మకందారులు గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించవలసిన పరిస్థితిని మార్చామన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలను ఆధునికీకరించడమే కాక, స్లాట్ బుకింగ్ విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే గత నెల పదవ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేశామని, అక్కడ విజయవంతం కావడంతో ఈ నెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని ప్రకటించారు. వచ్చే నెల చివరినాటికి రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదే స్పష్టం చేశారు.

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామన్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందిని నియమించమన్నారు. ఈ విధానాన్ని ఉప్పల్, మహేశ్వరం, మంచిర్యాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ప్రవేశపెడుతూ అదనంగా ఒక్కొక్క సబ్ రిజిస్ట్రార్ ని నియమిస్తామన్నారు.

స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యస్తీకరణ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని విలీనం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట, సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి విలీనం విజయవంతమైందన్నారు. దీంతో షాద్ నగర్, ఫారూక్ నగర్ సిద్దిపేట, సిద్దిపేట (రూరల్) విలీనం చేశామన్నారు.

**కార్యాలయాల్లో నేటి నుంచి స్లాట్ విధానం..**

హైదరాబాద్ ఆర్.వో, హైరాబాద్ సౌత్, నారపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి, ఉప్పల్, కాప్రా, బీబీనగర్, సిద్దిపేట్, సిద్దిపేట్ రూరల్, గజ్వేల్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ ఆర్వో ఆఫీస్, జనగాం, ఘన్పూర్, నర్సంపేట, కల్వకుర్తి, నారాయణపేట, మహేశ్వరం, రంగారెడ్డి ఆర్వో, షాద్ నగర్, ఫరూక్ నగర్, వనస్థలిపురం, శేరిలింగంపల్లి కార్యాలయాల్లో సోమవారం నుంచి స్లాట్ విధానం అమలు కానున్నది.

## 1719 కిలోమీటర్లు.. రూ.38 వేల కోట్లు

- భారతమాల పరియోజన కింద కేంద్రం కేటాయింపులు
- 2014 నుంచి జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.31 వేల కోట్లు
- 2722 కిలోమీటర్ల నిర్మాణం, 2526 కిలోమీటర్ల అప్ గ్రేడ్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో భారతమాల పరియోజన మొదటి దశ కింద రూ.38,297 కోట్ల భారీ బడ్జెట్ తో తెలంగాణ వ్యాప్తంగా 1,719 కిలోమీటర్ల జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్రమోడీ ప్రభుత్వం రహదారుల నిర్మాణంతో పాటు విస్తరణ చేపడుతోందన్నారు. కాగా 2014 నుంచి తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం సుమారు రూ.31,000 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 2,722 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, మరో 2,526 కిలోమీటర్ల రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను కల్పించడంలో, ఆర్థిక ప్రగతికి, ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషించనున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు.



## ఈఏపీసెట్ లో బాలుర హవా

- ఇంజినీరింగ్ టాప్ టెన్ లో ర్యాంకులు వారివే..
- అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్ టెన్ లో ఒక్క అమ్మాయే..
- ఇంజినీరింగ్ విభాగం టాపర్ గా ఏపీ విద్యార్థి
- ఓవరాల్ గా ఉత్తీర్ణతలో అమ్మాయిల పైచేయి

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**



రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీసెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఈ ఫలితాలను ప్రకటించారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. కాగా ఈ ఫలితాల్లో బాలురు పైచేయి సాధించారు. ఇంజినీరింగ్ విభాగం టాప్ టెన్ లో అందరూ అబ్బాయిలే ఉన్నారు. కాగా అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్ టెన్ లో ఒక్క అమ్మాయి మాత్రమే ర్యాంకు సాధించింది. ఇదిలాఉండగా టీజీ ఈఏపీసెట్ ఫలితాలతో పాటు కౌన్సెలింగ్ తేదీలను కూడా ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ఈఏపీసెట్ ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులు బాలురకే వచ్చాయి. ఇంజినీరింగ్ టాపర్ గా ఆంధ్రప్రదేశ్ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్రకు నిలిచారు. విజయనగరం జిల్లాకు హేమసాయి సూర్యకార్తీక్ మూడో ర్యాంకు సాధించడం గమనార్హం.

ఓవరాల్ గా ఉత్తీర్ణతలో అమ్మాయిలు పైచేయి సాధించారు. ఇంజినీరింగ్ విభాగానికి బాలికలు 94,109 మంది దరఖాస్తు చేసుకోగా 88,139 మంది పరీక్ష రాశారు. అందులో 65,120(73.88%) మంది క్వాలిఫై అయ్యారు. అబ్బాయిలు 1,26,217 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 1,19,051 మంది రాశారు. అందులో 86,659(72.79%) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో అమ్మాయిలు 65,469 మంది దరఖాస్తు చేసుకోగా 61,331 మంది పరీక్ష రాశారు. అందులో 54,166(88.32%) మంది క్వాలిఫై అయ్యారు. అబ్బాయిలు 21,293 మంది దరఖాస్తు చేసుకోగా 19,867 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 17,143(86.29%) మంది ఉత్తీర్ణత సాధించారు.

### ఇంజినీరింగ్ విభాగంలో టాప్ 10 ర్యాంకర్లు వీరే..

| | |
|---|---|
| 1. పల్లా భరత్ చంద్ర | మన్యం జిల్లా కొమరాడ(ఏపీ) |
| 2. ఉదగండ్ల రామచరణ్ రెడ్డి | మాదాపూర్ |
| 3. పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్ | విజయనగరం జిల్లా(ఏపీ) |
| 4. లక్ష్మీభార్గవ్ మెండె | నాచారం |
| 5. మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ | మాదాపూర్ |
| 6. సుంకర సాయి రిశాంత్ రెడ్డి | మాదాపూర్ |
| 7. రష్మిత్ బండారి | మాదాపూర్ |
| 8. బనిబ్రత మాజీ | బడంగ్ పేట |
| 9. కొత్త ధనుష్ రెడ్డి | నార్సింగి |
| 10. కొమ్మ శ్రీకార్తీక్ | మేడ్చల్ |

### అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్ 10 ర్యాంకర్లు వీరే..

| | |
|---|---|
| 1. పెద్దక్కగారి సాకేత్ రెడ్డి | నిజాంపేట |
| 2. సబ్బాని లలిత్ వరేణ్య | కరీంనగర్ |
| 3. చాడా అక్షిత్ | వరంగల్ |
| 4. పెద్దింటి రాచర్ల సాయినాథ్ | కొత్తకోట, వనపర్తి |
| 5. రెండ్ల బ్రాహ్మణి | మాదాపూర్ |
| 6. గుమ్మడిదల తేజస్ | కూకట్‌పల్లి |
| 7. కొలన్ అఖిరానంద్ రెడ్డి | నిజాంపేట |
| 8. సాధు భానుప్రకాశ్ రెడ్డి | సరూర్‌నగర్ |
| 9. అర్జ శామ్యూల్ సాత్విక్ | హైదర్‌గూడ |
| 10. అద్దుల శశికిరణ్ రెడ్డి | బాలాపూర్ |

## ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్'

- కరాచీతో సహా అనేక టార్గెట్‌లను ఫిక్స్ చేశాం..
- ఉగ్రదాడి తర్వాత 96 గంటల్లోనే వ్యూహాలతో సిద్ధం..
- ఆపరేషన్ సిందూర్‌పై వైస్ అడ్మినరల్ ఎఎన్ ప్రమోద్..

**న్యూఢిల్లీ మే 11(ప్రజాక్షేత్రం):**

ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని భారత సైన్యం వెల్లడించింది. తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5, పాక్‌లోని 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు తెలిపింది.

**పాకిస్థాన్ వణికిపోయింది: రాజీవ్ ఘాయ్**

"పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరైన రీతిలో జవాబు చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాం. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. ఆ దాడులతో పాకిస్థాన్ వణికిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడింది. అనంతరం తగిన మూల్యం చెల్లించుకుంది. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ఉగ్రస్థావరాలపై దాడిలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసీ814 హైజాకర్లు, పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు హతమయ్యారు. వీరిలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు'' అని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

**40 మంది పాక్ సైన్యం మృతి!**

"ఈ నెల 8, 9వ తేదీ రాత్రి భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ యత్నించింది. డ్రోన్లు, మానవరహిత విమానాలు మనవైపు దూసుకొచ్చాయి. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు నిర్వహించాం. గగనతలం నుంచి భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించాం. లక్ష్యాల సాధనలో భారత్‌వైపు ఎలాంటి నష్టం లేకుండా దాడులు చేశాం. భారత్‌వైపు వచ్చిన ప్రతి డ్రోన్‌ను నిర్వీర్యం చేశాం''

"లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశాం. డ్రోన్ల దాడుల సమయంలో పాకిస్థాన్ పౌరవిమానాలనూ ఆకాశంలోకి అనుమతించింది. పరిస్థితి గమనిస్తూ.. కచ్చితమైన లక్ష్యాలతో పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నాం'' అని డీజీఎంవో స్థాయి అధికారులు పేర్కొన్నారు.

**పర్యవసానాలు రుచిచూపించాం**

"భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో సైన్యం పాక్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చాం. పాక్ దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పర్యవసానాలు ఎదురవుతాయో చూపించాం. సైన్యం, వాయుసేన చర్యలకు అనుబంధంగా అరేబియా సముద్రంలో నౌకాదళం సర్వసన్నద్ధంగా ఉంది. కశ్మీర్ నుంచి గుజరాత్ వరకు సరిహద్దు నగరాలపై డ్రోన్ దాడులకు యత్నించింది. గుంపులు గుంపులుగా డ్రోన్‌లతో దాడులకు యత్నించింది'' అని త్రివిధ దళాల అధికారులు పేర్కొన్నారు.

**మళ్లీ దాడులు చేస్తే..**

"పాక్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాం. అయినా కొన్ని గంటల్లోనే మళ్లీ డ్రోన్ దాడులు కొనసాగించింది. ఇదే పరిస్థితి నేడు కొనసాగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయి. ఉల్లంఘనలపై దీటుగా స్పందించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు సైన్యాధ్యక్షుడు పూర్తి అధికారాలు ఇచ్చారు'' అని డీజీఎంవో అధికారి స్పష్టం చేశారు.



# రేపు 'పాలిసెట్'

- పరీక్షకు ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఎగ్జామ్
- 276 కేంద్రాలు.. 1,06,716 మంది అభ్యర్థులు
- నిమిషం నిబంధన అమలు
- ముందుగానే సెంటర్ సందర్శించాలని సూచన

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలోని మూడేండ్ల ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ ను ఈనెల 13న నిర్వహించనున్నారు. కాగా ఈ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు ఎస్ బీటెట్ కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 276 పరీక్ష కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. కాగా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి 10 గంటల నుంచే అనుమతించనున్నట్లు తెలిపారు. కాగా నిమిషం నిబంధన అమలు చేస్తున్నట్లు స్పష్టంచేశారు. 11 గంటలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని పేర్కొన్నారు. అందుకే ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి సమయానికి చేరుకోవాలని సూచించారు.

పరీక్ష కేంద్రాన్ని గుర్తించేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్లేస్టోర్ నుంచి ఎస్ టీటెట్ టీజీ యాప్ ద్వారా లాగిన్ అయి.. హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే పరీక్ష కేంద్రం లొకేషన్ ను గుర్తించవచ్చు. తద్వారా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. ఓఎంఆర్ షీట్ రెండు వైపులా వివరాలు నమోదు చేసి సంతకం చేయాలి. విద్యార్థులు హెచ్ బీ బ్లాక్ పెన్సిల్, ఎరేజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే తీసుకురావాలి. హాల్ టికెట్ పై ఫొటో లేకపోతే పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఆధార్ కార్డు తీసుకురావాలి. ఇదిలా పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, , ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.

**పాలిసెట్‌కు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య**

| కేటగిరీ | ఎంపీసీ | బైపీసీ | మొత్తం |
|---|---|---|---|
| అబ్బాయిలు | 37,252 | 19,926 | 57,178 |
| అమ్మాయిలు | 27,043 | 22,495 | 49,538 |
| మొత్తం | 64,295 | 42,421 | 1,06,716 |

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ పార్టీ కీ ఉపాధి అడ్డాలు

**మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్.**

**ఖానాపూర్,మే11(ప్రజాక్షేత్రం):**

మండలంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోల పట్టి రైతుల పొట్ట కొడుతున్నారు అని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అర్హత గల సొసైటీ ద్వారా,ఎఫ్ పి ఓ,పరపతి సంఘాలకు ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించడం జరిగేవి. కానీ నేడు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు వారంలో సంఘం పేరు పెట్టి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సిఫారసు లెటర్ తో జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి,కొనుగోలు సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారు.అందుకు నిదర్శనం ఐదుగురు బాలు తండా రైతుల వరి ధాన్యం ను ,సెంటర్ ఇన్చార్జీలు నాలుగు కిలోలు అదనంగా తూకం వేసేటట్టుగా బలవంతం పెట్టి సంఘం లెటర్ హెడ్ పై 44 కిలోలకు బలవంతంగా రైతుల ద్వారా సంతకాలు పెట్టించుకున్నారు. ఈ విషయంపై తండాలోని స్థానిక రైతులు న్యాయం జరగక మమ్మల్ని సంప్రదించడం కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసాలకు నిదర్శనమని చెప్పారు. ఈ విషయం ఎంక్వేరికై మిల్లుల లో అధికారులు రావడం జరిగింది. సహకార సంఘాలు,ఎఫ్ పి ఓ ల లో ఉన్నటువంటి కార్యవర్గాన్ని బెదిరించి సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ అనుకూల వర్గాన్ని కార్యవర్గంగా పెట్టుకొని కొనుగోలు సెంటర్ సాంక్షన్ చేసుకొని రైతులను తరుగు పేరా దోపిడీ చేస్తున్నారు. వ్యాపారం చేసే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, మండల పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్,యూత్ నాయకుడికి కొనుగోలు సెంటర్,గ్రామ పార్టీ అధ్యక్షులకు కొనుగోలు సెంటర్ మంజూరు చేసి రైతుల కడుపు కొట్టి కార్యకర్తలకు జేబు నింపుతున్న స్థానిక ఎమ్మెల్యే.



అర్హత గల సహకార సంఘాలకు,మ్యాక్స్ కి,ఎఫ్ పి ఓ సాంక్షన్ చేయకుండా అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టి దోచుకోమని గ్రామాలపై వదిలేయడం ఎమ్మెల్యే కు రైతుల గోస తగులుతుందన్నారు.

రైతుల పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలును వేగవంతం చేసేటట్టు స్థానిక అధికారులు రైతులకు సహకరించాలన్నారు .

ఇట్టి కొనుగోలు సెంటర్ల పై జిల్లా యంత్రాంగం స్పందించి అర్హత లేని సంఘాలను వెంటనే రద్దు చేస్తూ అర్హత గల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్కే మౌలానా,పరుచూరి నరేంద్ర, రెడ్డి నాగార్జున రెడ్డి, ఆబోతు అశోక్,బుస అశోక్, బంధారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోలీసుల దిగ్బంధనంలో నాగార్జున సాగర్

- నేడు రానున్న ప్రపంచ అందగత్తెలు
- భారీ భద్రతా ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులు

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**

మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న ఆయా దేశాల సుందరీమణులలోని ఓ బృందం నేడు నాగార్జున సాగర్, బుద్ధవనం తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు పెట్టారు. ఇప్పటికే నాగార్జునసాగర్ పట్టణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు బాంబ్ స్క్వాడ్ సిబ్బందితోపాటు పోలీసు జాగిలాలతో అణువణువు తనిఖీలు చేశారు. ఇక, ప్రపంచ అందగత్తెలు సందర్శించనున్న ప్రాంతాల్లో డ్రోన్లను ఎగుర వేయటాన్ని నిషేధిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.



# నేడు బుద్ధవనానికి..

- సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారులు
- 30 దేశాల ప్రతినిధుల పర్యటన
- 18 మంది కళాకారులతో ప్రదర్శన

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):**

ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన కొంతమంది పోటీ దారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనాన్ని సోమవారం సందర్శించనున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది. సుమారు 30 దేశాలకు చెందిన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు సందర్శించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి నల్గొండ జిల్లా చింతపల్లి సమీపంలో ఉన్న అతిథి గృహం వద్ద కాసేపు ఆగుతారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి విజయ్ విహార్ చేరుకుంటారు. అక్కడ ఫొటో సెషన్ తర్వాత బుద్ధవనం చేరుకుంటారు. సుమారు 24 మంది లంబాడా కళాకారులు నృత్యంతో వారికి స్వాగతం పలకనున్నారు. మహా స్థూపం దగ్గర స్వాగతం అనంతరం స్థూపం కనిపించేలా ఫొటో సెషన్ ఉంటుంది. ఇందుకు గాను అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేశారు. అక్కడి నుంచి మహా స్థూపంలోకి ప్రవేశించిన తర్వాత అక్కడి వివరాలను పురావస్తు శాఖ ప్రతినిధులు వివరించనున్నారు. అక్కడే ప్రపంచ సుందరీమణులు ధ్యానం చేస్తారు. తర్వాత 25 మంది బౌద్ధ సన్యాసులు బైలికుప్ప మహా బోధి పూజలు నిర్వహిస్తారు. అనంతరం జాతక వనాన్ని సందర్శిస్తారు. బుద్ధవనం ప్రాముఖ్యతను పురావస్తు, టూరిజం ప్రతినిధి శివనాగిరెడ్డి ప్రపంచ సుందరీమణులకు వివరిస్తారు. జాతక వనం సందర్శన అనంతరం బుద్ధ చరితంపై 18 మంది కళాకారులు ఇచ్చే ప్రదర్శనను తిలకిస్తారు. రాత్రి భోజనం అనంతరం తర్వాత తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.







# ఆధ్యాత్మిక చింతనతో అలవర్చుకోవాలి:ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,మే 11(ప్రజాక్షేత్రం ):**ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని ఆదివారం నాడు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని నరసింహస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల అనుగ్రహం ఆశీస్సులు ప్రతి ఒక్కరికి పై ఉండాలని అయన కోరారు.మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.ఆయన నరసింహ స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. అయన కు ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేఖా గణేష్ గుప్తా, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు వివేకానంద గుప్త,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు తుమ్మల నరసయ్య జ్ఞాపకార్థం కార్యక్రమం సందర్భంగా అన్నదానం

**వలిగొండ,మే 11(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని ఆరూరి గ్రామం శ్రీ చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా ధ్వజస్తంభం నిలపడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అన్న ప్రసాద దాతలు,కుమారులు, తుమ్మల శ్రీనివాస్,తుమ్మల శ్రీధర్ ,వారి కుటుంబ సభ్యులు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తుమ్మల నరసయ్య అన్నదాన కార్యక్రమం పాల్గొనడం జరిగింది.



# అరూరు గ్రామంలో సిఎన్ రెడ్డి అఖిలపక్ష కమిటీ

**వలిగొండ,మే 11(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ అఖిలపక్ష గ్రామ పెద్దలతో కలిసి,ఆర్థికంగా ఉన్న వారిని మరియు అఖిలపక్ష సభ్యులు కలసి చందాలివ్వడం జరిగాయి.నిర్మాణానికి సంపద లేనందున బొడ్రాయి కట్ట మైసమ్మ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్, ఊరి అభివృద్ధి గురించి 5.50.000. నిర్మాణానికి ఇవ్వడం జరిగింది.బొడ్డు సావటి పున నిర్మాణ నికి సీఎం రెడ్డి కుమారుడు అజిత్ రెడ్డి నాని, ఆయన సొంత నిధులతో బొడ్డు సావటి పునర్మానం చేయడం జరిగింది.అభివృద్ధి చూసి అరూరు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం పరుచున్నారు.





# అల్లం దేవి చెరువు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**నారాయణపురం,మే 11 (ప్రజాక్షేత్రం):**అల్లం దేవి చెరువు గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ 27 వేల రూపాయల చెక్కును లబ్ధిదారుడు గుండు చంద్రయ్య కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య నరసింహ జంగయ్య మల్లేష్ మహేష్ జంగయ్య నరసింహ జగాల్ రెడ్డి శంకరయ్య నరసింహ భగవంతు గాలయ్య జంగయ్య నరసింహ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఆరోగ్యం సంబంధిత అవసరాల వంటి సందర్భాల్లో సీఎం రేవంత్ రెడ్డి రిలీఫ్ ఫండ్ ఎంత తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి గ్రామ పెద్దల తోడు గ్రామ ప్రజల మద్దతు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాం.

# కూటమి ప్రభుత్వ పనితీరును ప్రశ్నించిన నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి

**ప్రత్తిపాడు,మే 11(ప్రజాక్షేత్రం):**

భారతదేశ రాష్ట్రాలు ఇండియా పాకిస్తాన్ యుద్ధం పై చర్చలు జరుపుతుంటే,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం కుటీల రాజకీయాలు,అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళికృష్ణంరాజు ఘాటుగా విమర్శించారు. ఈ సంద్భంగా ఆయన రాష్ట్రంలో మాజీమంత్రి విడుదల రజినీ పై పోలీసుల ప్రవర్తించిన తీరును ఖండించారు.పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు గురిపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను పోలీసు వ్యవస్థతో కట్టడి చేయడమే పనిగా పెట్టుకుని చంద్రబాబుపరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. లేని లిక్కర్ స్కామును సృష్టించి అబద్ధపు ఆరోపణలను చూపిస్తూమాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చుట్టూఉన్న వారిపై కక్షలు తీర్చుకునే కార్యక్రమమే చంద్రబాబు



పనిగా పెట్టుకున్నారన్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో మహిళల పట్ల పోలీసులు అత్యంత ఆమానసీయంగా, నిబంధనలకు విరుద్ధంగా, వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పట్ల పోలీసుల ప్రవర్తన చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభం నుంచి వివాదాస్పదంగానే ఉందని అన్నారు.

# క్రీడాకారులకు వాలీబాల్ అందజేత

**సుల్తానాబాద్,మే 11(ప్రజాక్షేత్రం):**

జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లో జరుగుతున్న వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరానికి సుల్తానాబాద్ సింగిల్ విండో చేర్మెన్ శ్రీగిరి శ్రీనివాస్ సమకూర్చిన, వాలీబాల్ ను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న వాలీబాల్ క్రీడాకారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,యూనివర్సిటీ అథ్లెటిక్ క్రీడాకారుడు చొప్పరి సుమన్,కరాటే మాస్టర్ జింగిరి సతీష్,మహమ్మద్ జిలాని, వాలీబాల్ కోచ్ బండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన గరిమళ్ల చలపతిరావు.



**ఏలూరు జిల్లా,మే 11 (ప్రజాక్షేత్రం):**మాకు అత్యంత ఆప్తులు పార్టీ కష్టకాలంలో ఉన్నసమయంలో జిల్లా కేడర్ ని కంటికి రెప్పలా కాపాడుతూ ఇన్చార్జి లేని చింతలపూడి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా రథసారథి ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ నియమితులైన శుభ సందర్భంగా లింగపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ప్రజలందరూవారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల టిడిపి,జనసేన, బీజేపీకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జనగాం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**నారాయణపురం,మే 11 (ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో కలియ తిరుగుతూ పాత విషయాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,క్రిష్ణ శేఖర్,వేణు,మహేష్,సలీమా, నాగభూషణం,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

**నారాయణపురం,మే 11(ప్రజాక్షేత్రం):**

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన పందుల శ్రీను గౌడ్,అశ్విని దంపతుల కుమారుడు సాయితేజ గౌడ్ కుమార్తె సహస్ర ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం నారాయణపురం మండలం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,భువనగిరి ఫేరోజ్ భాయ్,పత్రిక విలేకరి డాక్టర్ దువ్వ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపడుచుకు పుస్తెమట్టెల అందజేసిన మాజీ వార్డు సభ్యులు బి విష్ణువర్ధన్

**రాజేంద్రనగర్,మే 11(ప్రజాక్షేత్రం):**

నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన దార సుమిత్ర అంతయ్య కూతురి వివాహత్సవానికి ఆ గ్రామ మాజీ వార్డు సభ్యులు బి విష్ణువర్ధన్ దంపతులు కలిసి పుస్తె మట్టెలను ఆదివారం వారికీ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తానని ఆయన అన్నారు.



## తల్లి జ్ఞాపకార్థం కిరణ్ కుమార్ సేవలు అభినందనీయం





**విశాఖపట్నం,మే 11(ప్రజాక్షేత్రం):**సీనియర్ జర్నలిస్టుఅండ్,కెమెరామెన్ గూడెం కిరణ్ కుమార్ తల్లి దివంగత ధనలక్ష్మి స్వర్గస్తులైన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాలలో ఉన్న అభాగ్యులకు పేదలకు అనాధలకు ఆహార పదార్థాలను కొంత ఆర్థిక సహాయాన్ని అందించి కిరణ్ కుమార్ తన గొప్ప మనస్సును చాటుకున్నారు.ఈ సందర్భంగా గూడెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ తన చిన్నప్పటి నుంచి తన తల్లి తండ్రి వివిధ సందర్భాలలో పర్వదినాలలో అనాధలకు పేదలకు ఆహార పదార్థాలతో పాటు ఎంతో కొంత ఆర్థిక సహాయాన్ని అందించేదని వాటిని చిన్నతనం నుంచి చూసి తనకు కూడా ఈ సేవలు అలవాటైందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే స్టేషన్ అల్లిపురం కంచరపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో కిరణ్ కుమార్ తన సేవలను నిర్వహించారు.ఈ సందర్భంగా సేవలను అందుకున్న పేదలు స్పందిస్తూ కిరణ్ కుమార్ సేవలకు సంతోషించారు.

# పెద్దపల్లి మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

- రైతులు అధైర్యపడద్దు... అండగా ఉంటా.
- తడిసిన ధాన్యంలో ఉప్ప నీళ్ళు చల్లాలి
- రంగు మారినా,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాం



**పెద్దపల్లి,మే 11(ప్రజాక్షేత్రం):** ఇటీవల కురిసిన వర్షానికి,కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం పోసిన రైతులు అధైర్య పడద్దని,రైతులందరికీ అన్ని రకాలుగా అండగా ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు భరోసనిచ్చారు.పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారం పరిశీలించి రైతులకు మనోధైర్యాన్నిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షం వల్ల ధాన్యం అనుకోకుండా తడిస్తే రైతులు చిన్న చిట్కా పాటించాలని సూచించారు. తడిసిన దాన్యంపై ఉప్పు నీళ్లు చల్లితే ధాన్యం రంగు మారకుండా,గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని,రైతులు ఈ చిట్కా పాటించాలని కోరారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, గౌరెడ్డిపేట కేంద్రాల్లో వర్షం నీరు కింది నుండి ధాన్యం రాసుల్లోకి చేరి కొంతమేర ధాన్యం తడిసిందని అన్నారు.తడిసిన ధాన్యం,రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని,తూకం వేసిన తరువాత ఆ బస్తాలను వేరుగా ఉంచితే రైస్ మిల్లర్లకు పంపించేందుకు తను చర్యలు తీసుకుంటానని నిర్వాహకులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం వచ్చిందని, ఇందులో 11వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు.మిగిలిన ధాన్యాన్ని, ఇంకా వచ్చే ధాన్యాన్ని కూడా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు అదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులకు తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, డైరెక్టర్లు,మాజీ చైర్మన్ జడల సురేందర్,మార్కెట్ అధికారులు,కాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్,నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్,అమ్రేశ్, పాగాల శ్రీకాంత్,మసూద్, నదీం,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూనపురి రాములు 11వ వర్ధంతి కార్యక్రమం

**వలిగొండ,మే 11(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం తెలంగాణ పోరు కెరటం దాసిరెడ్డి గూడెం ముద్దుబిడ్డ కోనపురి రాములు 11వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం కూనపురి రాములు స్థూపం దగ్గర మొగిలిపాక అభివృద్ధి ప్రధాన దాత శ్రీ మత్సగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి మాజీ చైర్మన్ కిరణ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,బోనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొగిళ్ల శ్రీనివాస్, మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్


**గాజువాక,మే 11(ప్రజాక్షేత్రం):** క్రీడాకారులు గానీ అలాగే ఏ రంగంలో ఉన్న పిల్లలందరూ కేవలం సాధన తోనే ఆ గమ్యాన్ని చేరుకోగలరని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాకనియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ అన్నారు.గాజువాక కాకతీయ మైదానంలో సీనియర్ క్రికెట్ అసోసియేషన్ ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారులు నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి చేరాలని కోరారు.మా చిన్నతనంలో ఇటువంటి సౌకర్యాలు గాని ప్రోత్సాహకాలు గాని లేవని ఈ ఉచిత వేసవి శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి లు కసిరెడ్డి నూకరాజు,రాజారావు మాట్లాడుతూ విద్యార్థుల కోసం క్రికెట్,కబడ్డీ,అథ్లెటిక్, బాక్సింగ్ తదితర క్రీడలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గాజువాక ఇంచార్జీ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,బొడ్డు నరసింహ పాత్రుడు,జనసేన నాయకులు గంధం వెంకటరావు,సీనియర్ జర్నలిస్ట్ కసిరెడ్డి వెంకట రమణ,గాజువాక గ్రీన్స్ క్రికెట్ టీమ్ సీ పి రెడ్డి,అసోసియేషన్ సభ్యులు రెడ్డి,రామకృష్ణ, గంధం నగేష్,ప్రభు, వెంకటరావు,చెట్టి రమణ, సత్పల్ సింగ్,అచ్యుత్ వి.కృష్ణ,అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచండి

- మట్టి పాత్రలు, ధాన్యం కంకుల కుచ్చులు పంపిణీ.
- జెవి రత్నం,వ్యవస్థాపక కార్యదర్శి,గ్రీన్ క్లైమేట్ టీం

**విశాఖపట్నం,మే 11(ప్రజాక్షేత్రం):**పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచండి అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు.ఎంవిపి కాలనీలోని ఉషోదయ జంక్షన్ లో ఆదివారం సాయంత్రం గ్రీన్ క్లైమేట్ టీం విద్యార్థులకు పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచడానికి మట్టి పాత్రలు,పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు గుత్తులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.నగరం లో ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని, పశుపక్ష్యాదుల పట్ల ప్రేమ తో జీవించాలని కోరారు.ఈ ఏడాది తమ సంస్థ అధిక సంఖ్యలో మట్టి పాత్రలు ధాన్యం కంకుల కుచ్చులు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి,జి నాగ మురళి,ఉపాధ్యాయులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## మాతృ దినోత్సవం సందర్భంగా మాతృమూర్తికి వందనాలు చేసిన లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి

**నారాయణపురం,మే 11(ప్రజాక్షేత్రం):** మాతృ ప్రేమతో మాతృమూర్తి విగ్రహం పెట్టిన న్యాయవాది నర్రి స్వామికి ఓయూ ప్రొఫెసర్ల అభినందనలు.మునుగోడు నియోజకవర్గంలోని మల్లారెడ్డి గూడెం గ్రామంలో మాతృమూర్తి మీద అభిమానం ప్రేమతో కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరంఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునుగోడు నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మల్లారెడ్డి గూడెంలోని తల్లి విగ్రహాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారికి వందనాలు తెలియజేస్తూ తల్లి యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు వారు మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ మాతృ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పుకోవడం మాత్రమే కాకుండా మాతృమూర్తి అంటే దైవ సమానురాలని భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని మాతృమూర్తి మనకు ఏమి చేయనప్పటికీ నవమాసాలు మోసి కనడమే ఎంతో గొప్ప విషయం అని తెలియచేశారు ఈ సందర్భంగా నర్రి స్వామి తో పాటు నర్రి పున్నమ్మ వారి విగ్రహాన్ని సందర్శించినటువంటి ఉస్మానియా ప్రొఫెసర్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాములు స్వామిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాం అన్నారు. విద్యావంతునిగా యువకునిగా న్యాయవాదిగా అంచలంచలుగా ఎదుగుతూనే మాతృమూర్తి యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి అత్యంత వెనుకబడిన కురుమ సామాజిక వర్గంలో ఎంత మంచి ఆలోచన చేసినా నర్రి స్వామి వారి కుటుంబ సభ్యులంతా అభినందనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సంబంధించిన జాక్ నాయకులు కొంకల్ల పాండు, ప్రొఫెసర్ గురునాథ్,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు పర్వతాలు,గట్టయ్య, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు సింగం కృష్ణ, దువ్వ నవీన్,నక్క రాజు, అనుముల శ్రీరామ్,గుల్లం శంకర్,అనేకమంది ఉస్మానియా విశ్వవిద్యాలయం నాయకులు ప్రొఫెసర్లు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**ఖానాపూర్, మే 11 (ప్రజాక్షేత్రం):** మండల కేంద్రం లోని గ్రామం కొత్తూరు రంగాపురం పరిధిలో వారధి రైతు పొదుపు పరపతి మరియు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంగం ఆధ్వర్యంలో ఆదివారం కొనుగోలు కేంద్రం నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు.గ్రామం కొత్తూరు రంగాపురం రైతులు ఎటువంటి ఇంబ్బందులు లేకుండా దళారులను నమ్మి మోస పోవద్దు,కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి రూపాయలు 2320, 500 రూపాయలు బోనస్ కల్పిస్తుంది అని తెలిపారు. వరి ధాన్యంలో మట్టి పెళ్లలు రాళ్లు చెత్తాచెదారం తేమ తాలు లేకుండా మిషన్ల ద్వారా శుభ్రపరచాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరి ధాన్యము కొనుగోలు కేంద్రం సంగం అధ్యక్షులు గుగులోతు వెంకన్న,ఉపాధ్యక్షులు దొంతురబోయిన రవి, కార్యదర్శి,నాంచారి కుమారస్వామి, కోశాధికారి భూక్య వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లి లో దోమల బెడద.

- అధికారులకు పట్టింపు ఉండదా..?
- మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్వేద రాజు



**రాజేంద్రనగర్, మే 11(ప్రజాక్షేత్రం):**రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామంలో దోమల బెడదతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్వేద రాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... అసలే వేసవిలో వేడివల్ల దోమల బెడద ఎక్కువగా ఉండడం వలన మలేరియా, డెంగ్యూ, వైరస్ వంటి వ్యాధులను వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అయన తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు కానీ మా సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అసలు దోమల నివారణ చర్యలకు స్ప్రే కానీ, ఫాగింగ్ కానీ ఎప్పుడు ప్రారంభించారు. ఎప్పుడు నిలిపివేశారో కూడా తెలియదు. గ్రామంలో ప్రజల సమస్యలపై అధికారులకు పట్టింపు ఉండదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రతీ వార్డులలో దోమల స్ప్రే కాని ఫాగింగ్ కాని చేసి ప్రజలను దోమల బెడద నుంచి కాపాడాలని ఆయన కోరుతున్నారు.

# పల్లా అండ్ కో కోసం "తెలుగు శక్తి " శిక్షణ తరగతులు

- హోటల్ దసపల్లా వేదికగా పది రోజుల పాటు నిర్వహణ
- పల్లా జన్మదినమైన ఈనెల 12 నుంచే తరగతులు ప్రారంభం
- నైతిక విలువలు, మాట్లాడే విధానంపై సీనియర్ ప్రొఫెసర్ బోధన
- తరగతులకు హాజరయ్యే వారికి మధ్యాహ్నం భోజనం ఉచితం
- పల్లా అండ్ కో ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వెల్లడి



**భీమిలి,మే 11(ప్రజాక్షేత్రం):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు పై.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తన "దండయాత్ర" కొనసాగిస్తూనే ఉన్నారు. కూటమి గౌరవ సభలో పల్లా శ్రీనివాస రావు కౌరవుడు అంటూ ఇప్పటికే తీవ్ర వ్యాఖ్య చేసిన బి.వి.రామ్ మరింతగా దూకుడు పెంచారు.ఇదే అంశమై భీమిలిలో ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.వి. రామ్ మాట్లాడుతూ.. వైసీపీకి కోవర్టుగా మారిన పల్లా అండ్ కో నైతిక విలువలు, ప్రత్యర్థులపై అయినా సంయమనం కోల్పోకుండా ఎలా మాట్లాడాలి తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ క్రమంలోనే పల్లా అండ్ కో కోసం ప్రత్యేక శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అది కూడా పల్లా జన్మదినమైన, ఈ నెల 12వ తేదీ అంటే.. సోమవారం నుంచి శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. హోటల్ దసపల్లా వేదికగా నిర్వహించే శిక్షణా తరగతులు.. దివంగత ఎన్టీఆర్ కు దిశానిర్దేశం చేసిన సీనియర్ ప్రొఫెసర్ నేతృత్వంలో పది రోజులు పాటు కొనసాగుతాయన్నారు. తరగతులకు హాజరయ్యే వారికి హోటల్ దసపల్లాలోనే మధ్యాహ్న భోజనం ఉచితంగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులకు సీట్లు పరిమితంగా ఉన్నాయని.. ముందు వచ్చిన వారికి ముందు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ క్రమంలోనే ఉచిత శిక్షణ తరగతులకు హాజరు కాబోయే వారు ముందుగా తమ వివరాలను వాట్సాప్ రూపంలో తన నెంబర్ కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. తన ఫోన్ నెంబర్,వాట్సాప్ నంబర్ తన మిత్రులు అందరి వద్ద ఉందని ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పల్లా ఇంకా అతని అనుచరులు ఈ శిక్షణ తరగతులకు హాజరు కావడం ద్వారా తమ బుద్ధిని వికసింప చేసుకోవాలని రామ్ హితవు పలికారు.

**ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి**

తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత నందమూరి తారక రామారావు జయంతిని.. రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తెలుగు శక్తి డిమాండ్ చేస్తుందని బి.వి. రామ్ అన్నారు.ఈ విషయమై ఇప్పటికే శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని స్వయంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశానని తెలిపారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని తమ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నార న్నారు.ఇదిలా ఉండగా అన్న నందమూరి తారకరామారావు జయంతి రోజైన మే 28వ తేదీ నుంచి.. తమ తండ్రి బి.వి.రామారావు పేరుతో స్థాపించిన బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని రామ్ తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- కార్మికులకు కనీస వేతనము 26వేల రూపాయలు ఇవ్వాలి
- ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాపిత సమ్మెను విజయవంతం చేయండి
- ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి పిలుపు

**చేవెళ్ల మే 11(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాపిత సమ్మెకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి హాజరై సమ్మెకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడి మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను పెట్టుబడి దారి వర్గానికి కొమ్ము కాస్తూ నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు 8 గంటల పని దినాలను సాధించుకున్న కార్మికులకు మోడీ ప్రభుత్వం 12 గంటల పని దినాలను తీసుకు వస్తున్నారని దీనిని కార్మిక వర్గం ప్రతిఘటించాలి అని కార్మికులకు సూచించారు ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని పెరుగుతున్న ఆదిక ధరలను అదుపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాపిత సమ్మెను కార్మికులు కర్షకులు ప్రజలు రైతులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని దేశవ్యాపిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబులింగం మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు శివ డప్పు శివయ్య గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యుడు జె శ్రీనివాస్ ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల మీనాక్షి మరియు కార్మికులు పాల్గొన్నారు.



# మాతృదినోత్సవ శుభకాంక్షలు

- అమ్మ పునర్జన్మనెత్తుతూ బిడ్డకు జన్మనిస్తుంది.
- పలుస శంకర్ గౌడ్ జిల్లా సాహితి కళావేదిక అధ్యక్షులు



**వనపర్తి మే 11(ప్రజాక్షేత్రం):** మాతృ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా సాహితికల వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్. ఈ సందర్భంగా పి.శంకర్ గౌడ్ మాట్లాడుతూ, పొత్తిళ్లలో పసికందును చూసి ప్రసవవేదనను మరిచిపోతుంది. ఏడిస్తే స్తన్యమిచ్చి ఆకలితీరుస్తుంది. బుజ్జగిస్తూ బువ్వపెట్టి, జోలపాడి నిద్రపుచ్చుతుంది. తన త్యాగపు పునాదులపై మన బతుకు సౌదాన్ని నిర్మించిన ఆ మాతృమూర్తికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. కదిలే దేవతకు ఎలా కృతజ్ఞతలు చెప్పగలం. మాతృమూర్తి లందరికి పాదాభివందనాలు. అమృతం ఆయుష్షు పోస్తుందో లేదో తెలియదుగానీ అమ్మ' మాత్రంతన సైతం బిడ్డకే అందిస్తుంది. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని. కోరుకుంటుంది. నవ మాసాలు కడుపులో కదలాడే తన బిడ్డను కంటిపాపలాచూసుకుంటుంది. ప్రసవ సమయంలో నరకాన్ని అనుభిస్తూనే తన బిడ్డ క్షేమం కోసం పరితపిస్తుంది.జీవితాంతం.. తమ పిల్లలే లోకంగా జీవించే ఆ తల్లి రుణం తీర్చుకోవడం ఎన్ని జన్మలకైన అసాధ్యం. ఆమె మనకు అందించే ప్రేమలో కొంచెం తిరిగిచ్చినా చాలు. ఆ తల్లి గుండె సంతోషంతో నిండిపోతుంది. చిన్న పలకరింపు..ఆప్యాయమైన మాటలు.. ఆమెలో ధైర్యాన్ని నింపుతాయి. మాతృదినోత్సవం రోజున ఆ త్యాగమూర్తిని సంతోషపెట్టే బాధ్యత మన చేతుల్లోనే ఉంది. అమ్మ ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మను ఎంత పొగిడినా తక్కువే. త్యాగమూ, ప్రేమా కలిస్తేనే అమ్మా. అమ్మకు మరో ప్రత్యామ్నాయం లేదు. అమ్మకు మనసారా శుభాకాంక్షలు. పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా




# ఆర్టీఐ యాక్టివిటీస్ ఫోరమ్ జడ్చర్ల అధ్యక్షులుగా నీరడి మల్లికార్జున్ ముదిరాజ్

**మంగరాయి వెంకటేష్ ఆర్టీఐ ఆక్టివిటీస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు**

**అడ్డాకుల మే11(ప్రజాక్షేత్రం):** ఆర్టిఐ ఆక్టివిటీస్ ఫోరం జడ్చర్ల టౌన్ అధ్యక్షులుగా నేరేడు మల్లికార్జున్ ముదిరాజ్ నూతనంగా ఎన్నికయ్యారు. ఆర్టిఐ ఆక్టివిటీస్ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ఆధ్వర్యంలో, నియామక ఉత్తర్వులు జారీ చేసిన, రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షులుగా, ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మల్లికార్జున్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్, మరియు జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్, కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



# పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది

**తూడి మేఘరెడ్డి ఎమ్మెల్యే వనపర్తి**

**వనపర్తి మే 11(ప్రజాక్షేత్రం):**

సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాధలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయ తలతో ఉండేలా చూడాలన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ట్రంప్‌నకు షాక్ ఇచ్చిన ప్రధాని మోదీ..



**న్యూఢిల్లీ, మే 11(ప్రజాక్షేత్రం):** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదని ప్రధాని తేల్చి చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించుకునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించాయి. కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండబద్దలు కొట్టారు. కాశ్మీర్ విషయంలో ఇంతకుమించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడతామని ప్రధాని మోదీ చెప్పారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదని అన్నారు. పాక్ దాడులకు దిగితే.. భారత్ సైతం ఎదురుదాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ సూచించారు. అటు నుంచి తుపాకీ గుళ్లు వస్తే.. భారత్ నుంచి మిస్సైల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు. ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు. ఇక వరుసగా నాలుగు రోజులు పాటు పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో భారత్‌పై దాడులకు తెగబడింది. వీటిని భారత్ తిప్పికొట్టింది. ఇంతలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను ఆయన ప్రకటించారు. ఆ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. శనివారం సాయంత్రం నుంచి కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ ఆయన కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దు భూభాగంలోకి కాల్పులు జరిపింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొంది. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న వేళ.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇదే అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం లేఖ రాసిన విషయం విధితమే. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా స్పందించింది. ఆ క్రమంలో భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. అలాంటి వేళ.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. దీనికి ఆపరేషన్ సిందూర్ అని భారత్ పేరు పెట్టింది. ఈ దాడి తర్వాత భారత్‌లోని సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాలపైకి పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులకు తెగబడింది. వాటిని భారత్ తిప్పి కొట్టింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య యుద్ధం తప్పదన్నట్లుగా పరిస్థితులు వేడెక్కాయి. అలాంటి వేళ.. అమెరికా జోక్యం చేసుకొని ఈ రెండు దేశాల కాల్పుల విరమణ పాటిస్తాయని స్పష్టం చేసింది.



# ఘనంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కుమారుడు, వెలగపూడి ప్రతాప్ రుద్ర పుట్టినరోజు వేడుకలు.

**విశాఖపట్నం,తూర్పు,మే 11(ప్రజాక్షేత్రం):** మహమ్మదీయ మస్జిద్ యూత్ ఆధ్వర్యం లో గౌసేపాక్ నిషానీ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వెలగపూడి ప్రతాప్ రుద్ర ని సాదరంగా స్వాగతించి కేక్ కటింగ్ నిర్వహించి పేదలకు చీరలు పంపిణీ చేసి అనంతరం మదర్సా విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్స్, పుస్తకాలు మరియు పెన్ పెన్సిల్స్ అందరికి అందజేసారు.ఈ కార్యక్రమం లో వార్డు ప్రెసిడెంట్ పీతల అమరేంద్ర మరియు వారి కుమారుడు పీతల అవినాష్ యాదవ్ (యాదవాస్ లీడర్)లు పాల్గొని ఈ జన్మదిన వేడుకల్లో ముస్లింపెద్దలు మరియు యూత్ కమిటీ సభ్యుడు అధిక సంఖ్యలో పాల్కొని,మమేకమై నీరాజనాలు పలకుతు అంగ రంగ వైభవంగా వెలగపూడి ప్రతాప్ రుద్ర జన్మ దినవేడుకలు నిర్వహించారు.

# దశదినకర్మకు హాజరైన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్



**శంకర్ పల్లి మే 11(ప్రజాక్షేత్రం):** శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి అనుబంధ గ్రామమైన కొజ్జగూడలో మండల బిసి సెల్ అధ్యక్షులు ఎలిమెల శివ యాదవ్ అమ్మమ్మ దినకర్మకు ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ హాజరయ్యారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి భీమ్ భరత్ నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఆమె జ్ఞాపకార్థంగా వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నసీరుద్దీన్, మండల జాయింట్ సెక్రెటరీ హరియాదవ్, మండల ఎన్ఎస్ యుఐ నాయకులు శివ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధం మోజులో..
# భర్తను హత్య చేసిన భార్య

**మాక్లూర్,మే 11( ప్రజాక్షేత్రం):**

కాపురాలు కూలిపోయి పచ్చని కుటుంబాలు కటకటలపలవుతున్నాయి.సాఫీగా సాగే సంసారాలు సర్వనశనమై జీవితాలు సగంలోనే ముగుస్తున్నాయి.పరాయి వ్యక్తుల వ్యామోహంలో పడి మారుస్తున్నారు.కడదాకా తొడుండల్సిన వారే అనే కనికరం లేకుండా కడతెర్చుతున్నారు.మండలంలోని కల్లెడ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం అక్రమ సంబంధం పెట్టుకున్న గుగ్లోత్ యమున అనే మహిళ తన ప్రియుడు నునవత్ నందు అనే వ్యక్తితో కలిసి తన భర్త అయిన గూగ్లోత్ శంకర్ ను హత్య చెపించడం జరిగింది.మృతుని కుమారుడు గుగ్లోత్ రమేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఇరువురిని ఏ1,ఏ2 గా చేర్చి రిమాండ్ కు తరలించడం జరిగిందని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది

- తల్లిదండ్రులను గౌరవిద్దాం, అమ్మను కాపాడుకుందాం
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి మే 11(ప్రజాక్షేత్రం):** సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాధలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు.



## గ్రామ దేవతల పండుగలు ప్రజలను ఐక్యత, దైవచింతన వైపు మళ్లిస్తాయి

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**పెద్దమందడి మే 11(ప్రజాక్షేత్రం):** పెద్దమందడి మండలం దోడగుంటపల్లి గ్రామంలో కురవ ఆవుల వారి కులదైవం బీరప్ప పండుగ ఘనంగా జరిగింది. ఇట్టి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో పండుగలు సోదరభావంతో నిర్వహించుకోవడం ద్వారా ప్రజలలో భక్తిప్రభత్తులు, ఐకమత్యం పెంచుతాయని అని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రదక్షిణలు చేసి భక్తిప్రపత్తులతో బీరప్ప స్వామికి సమర్పించారు. మాజీ మంత్రి సింగ్ రెడ్డి నిరంజన్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురవ సంఘం అధ్యక్షుడు బీరప్ప, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య మరియు నాయకులు నందిమల్ల అశోక్, కొన్నూరు శ్రీనివాస్ రెడ్డి, జానకి రాములు, చిట్యాల రాము,చిన్నా రెడ్డి, కొమ్ము చెన్నయ్య, పానుగంటిసురేష్,ఆటోమల్లయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, కామవరం ఆశయ్య,కండక్టర్ శ్రీశైలం, పి సురేష్, పి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్పా సెంటర్‌పై పోలీసుల దాడి.. ఏడుగురు మహిళలు సేఫ్

**హైదరాబాద్ మే 11(ప్రజాక్షేత్రం):** మేడిపల్లి పోలీసులు, రాచకొండ పోలీసుల ఏహెచ్‌టీయూ యూనిట్ తో కలిసి చెంగిచెర్ల వద్ద ఉన్న ఒక స్పా సెంటర్ పై దాడి చేసి, ఒక నిర్వాహకుడు, ఒక కస్టమర్ ను పట్టుకుని వ్యభిచారంలోకి దింపబడుతున్న ఏడుగురు మహిళలను రక్షించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మేడిపల్లి పోలీసులుమ, ఏహెచ్‌టీయూ యూనిట్ సంయుక్త బృందం చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీలో ఉన్న షుగర్ స్పా సెంటర్ పై దాడి చేసి, అంబర్ పేట్ కు చెందిన పల్లవి అనే నిర్వాహకురాలిని పట్టుకున్నారు. పోలీసుల ప్రకారం.. పల్లవి మసాజ్ పార్లర్ ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తూ, కస్టమర్లను ఆకర్షించింది. ఆమె కస్టమర్ల నుండి భారీగా వసూలు చేసి, బలవంతంగా వ్యభిచారంలోకి దింపబడిన మహిళలకు చిన్న మొత్తాలు చెల్లించిందని పోలీసులు తెలిపారు. రక్షించబడిన మహిళలను షెల్టర్ హోమ్ కు తరలించారు. నిర్వాహకురాలు పల్లవి, ఒక కస్టమర్ ను జైలుకు పంపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి : మహేందర్ రెడ్డి ఆదేశం

**పెద్దేముల్ మే 11(ప్రజాక్షేత్రం):** రబీ కాలంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేంద్రరెడ్డి ఆదేశించారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు. అయితే బషీరాబాద్ లాంటి మండలాల్లో కొనుగోలు నత్త నడక నడుస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొంటూ రైతుల నుంచి ఫిర్యాదులు రాకుండా అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు, లిఫ్టింగ్ చేయాలని మహేంద్ర ఆదేశించారు. వర్షాలు పడే అవకాశాలున్న తరుణంలో రైతులకు నష్టం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని, అన్నిశాఖల అధికారులు సమన్వయంతో




రైతులకు సహకరించాలని సూచించారు.

## ఎనిమిది కేంద్రాల్లో పాలిసెట్ నిర్వహణ

- **సిద్దిపేటలో ఐదు, గజ్వేల్ లో మూడు కేంద్రాలు**
- **పరీక్ష రాయనున్న 3801 మంది విద్యార్థులు**
- **నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదు**

**ప్రజాక్షేత్రం నంగునూరు, మే 11** రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా, వ్యవసాయ, వెటర్నరీ డిప్లొమా కోర్సులలో ప్రవేశం కొరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష (పాలిసెట్ 2025) ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 గంటల నుండి నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందని రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ప్రధానాచార్యులు, సిద్దిపేట, గజ్వేల్ పాలిసెట్ 2025 పరీక్ష కేంద్రాల సమన్వయకర్తలు అలుగోజు గోవర్ధన్, సి.హెచ్.కృష్ణారావు వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. సిద్దిపేట జిల్లాలో 3801 మంది అభ్యర్థులు పాలీసెట్ 2025 పరీక్ష రాస్తున్నారని తెలిపారు. వీరి కోసం జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలో ఎనిమిది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని అయిదు పరీక్షా కేంద్రాలలో 2606 విద్యార్థులు గజ్వేల్ లోని మూడు పరీక్షా కేంద్రాలలో 1195 విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని చిన్నకోడూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ లో 500 మంది, పొన్నాలలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో 456 మంది, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎకేంద్రంలో 600




మంది, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల బికేంద్రంలో 600 మంది, సిద్దిపేట రైతు బజార్ దగ్గరనున్న ప్రతిభ డిగ్రీ కళాశాలలో 450 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. గజ్వేల్ ప్రభుత్వ ఆదర్శ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ లో 350 మంది, గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర హబ్)లో 400 మంది, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(బాలుర హబ్)లో 445 మంది పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ నెల 13 వ తేదీన పాలిసెట్ 2025 పరీక్షక రాసే అభ్యర్థులను పరీక్ష రోజు ఉదయం పది గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం పది గంటలకే పరీక్ష హాలుకు చేరుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్ లో రెండు వైపులా వివరాలను నింపి సంతకం చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి పరీక్ష ప్రారంభమవుతుంది అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని చెప్పారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, హెచ్. బి పెన్సిల్, ఏరేజర్, బ్లూ లేదా బ్లాక్ ఇంక్ బాల్ పెన్ తప్పకుండా తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఇవ్వరని వివరించారు.

# రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి

**తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పంతంగి వీరస్వామి గౌడ్.**

**సూర్యాపేట టౌన్ మే 11(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని ఖండించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది. ప్రభుత్వ నిర్ణయతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు, దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు స్వీకారణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టికొట్టడమే అవుతుంది విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేద దళితునికి 12 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ రూపేనా ఇస్తామని అన్నారు ఇప్పటివరకు ఊసే లేదని, 1లక్ష నుండి 4లక్షల నిబంధనతో పేదల బతుకుల్లో ఇలాంటి మార్పు రాదని అన్నారు. కనీసం 10లక్షలు వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధన ఎవ్వరి ప్రయోజనలకోసం. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు



వచ్చే అవకాశం లేదనీ అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని పేర్కొన్నారు. పత్రిక ప్రకటన ద్వారా పంతంగి వీరస్వామి గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ , జిల్లా గౌర సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, అయితే గాని మల్లయ్య గౌడ్, ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టేటి కిరణ్, లింగారెడ్డి, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ లో మగ్గుతున్న పార్ట్ టైమ్ స్వీపర్లు

**రాష్ట్ర ప్రభుత్వం పార్ట్ టైం స్వీపర్లను ఆదుకోవాలని డిమాండ్**

**ప్రజాక్షేత్రం నంగునూరు, మే 10:** మూడున్నర దశాబ్దాల క్రితం పార్ట్ టైం స్వీపర్లుగా ఉద్యోగంలో చేరారు. అప్పుడు వారి 'జీతం' నెలకు కేవలం 75 రూపాయలు మాత్రమే. దశాబ్దాలు గడిచినా వారికి నేటికీ రెగ్యులర్ స్కేల్ మంజూరు చేయలేదు. పాలకులు అప్పుడో వంద, ఇప్పుడో యాభై రూపాయలు జీతం పెంచారే తప్ప, వారిపై కనికరం చూపలేదు. సర్వీసును క్రమబద్ధీకరించలేదు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఉమ్మడి రాష్ట్రంలో స్వీపర్ల సమస్యను పరిష్కరించాలని సంఘాలు ఉద్యమించలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేదు. అసలు వారి పక్షాన నిలబడి గట్టిగా కొట్లాడిన నాథుడే లేడు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నేతలు వెట్టిచాకిరి నుంచి విముక్తి చేసి, పార్ట్ టైం స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేస్తామని గొప్పగా చెప్పారు. రాష్ట్రం ఏర్పాటైతే కాంట్రాక్టు, పార్ట్ టైం అనేదే ఉండదని అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని నమ్మబలికారు. దాంతో స్వరాష్ట్రం ఏర్పాటైతే తమ బతుకులు బాగు పడుతాయని స్వీపర్లు గంపెడాశలు పెట్టుకొని, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. చిరుద్యోగులైనప్పటికీ సకల జనుల సమ్మె చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకో లేదు. దీంతో వారి ఆశలన్నీ వమ్ము అయ్యాయి. రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, తమను ఆదుకోవాలని స్వీపర్లు చేస్తున్న విన్నపాలు అరణ్య రోదనగానే మిగిలిపోతున్నాయి. ఆర్థిక సమస్యలు వెంటాడి వేధిస్తున్నా, కుటుంబాలు అతలాకుతలం అవుతున్నా ఉద్యోగంలో కొనసాగుతున్న రాష్ట్రంలోని పార్ట్ టైం స్వీపర్ల (కాంటింజెంట్ ఉద్యోగుల) దీన స్థితి ఇది.

1979 నుంచి 1989 వరకు పాఠశాలల అవసరాల దృష్ట్యా స్వీపర్ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేశారు. అలా నియామకమైన వారిలో మెజారిటీ స్వీపర్లు ఇప్పటికే రిటైరయ్యారు. కొందరు సర్వీస్‌లో ఉండగానే చనిపోయారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు మూడు వేల మంది వరకు పార్ట్ టైం స్వీపర్లు (పీటీఎస్) జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. వీరికి 1979లో నిర్దేశించిన జీతం నెలకు 75 రూపాయలే. పదేళ్లకు వీరి జీతం 150 రూపాయలు. ఆ తర్వాత 1991లో రూ.350, 1994లో రూ.500, 2003లో రూ.780, 2006లో రూ.1,071, జులై 2008లోరూ. 1,298కి పెంచారు. డిసెంబర్ 2010లో రూ.1623కి, సెప్టెంబర్ 2019 నుంచి రూ.4000కి పెంచి, 15 జూన్, 2021 నుంచి నెలకు 5200 రూపాయలు చెల్లిస్తున్నారు. అదికూడా నెల నెలా ఇవ్వడం లేదు. ఏ మోడు నెలలకో, ఆరునెలకో ఒకసారి చెల్లిస్తున్నారు. రెగ్యులర్ ఆఫీస్ సబార్డినేట్స్(అటెండర్లు)కు ఏ మాత్రం తీసిపోకుండా విధులు నిర్వహించే స్వీపర్లకు చెల్లించే వేతనం రోజుకు 173 రూపాయల 33 పైసలు. నైపుణ్యం లేని దినసరి కూలీలు సైతం రాష్ట్రంలో రోజుకు రూ.600 నుంచి రూ.1000 పొందుతున్న ఈ రోజుల్లో పార్ట్ టైం స్వీపర్లకు ప్రభుత్వం ఇస్తున్న వేతనం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కనీస వేతనాల చట్టం ప్రకారం చూసినా స్వీపర్లకు ఎంతో అన్యాయం జరుగుతోంది. ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకే తాళం తీసి ఆవరణ, గదులు మూత్రశాలలు, మరుగుదొడ్లు, శుభ్రం చేయడంతో పాటు, మంచినీటి ఏర్పాటు, గంట కొట్టడం,చివరకు అందరూ వెళ్ళిపోయాక తాళం వేసుకునే వరకు వీరు పనులు చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉండే ఏ సౌకర్యమూ స్వీపర్లకు లేదు. సెలవులు లేవు. అత్యవసర పరిస్థితి ఉండి లీవ్ పెడితే, ఆ మేరకు వేతనంలో కోతే! మెడికల్ రీయింబర్స్మెంట్ స్కీం, నగదు రహిత వైద్యానికి అర్హులు కారు. పీఆర్సీలు ఉండవు. కరవు భత్యం, అలవెన్సుల ఊసే లేదు. దురదృష్టవశాత్తు స్వీపర్ చనిపోతే, ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే. జీవిత భాగస్వామి, పిల్లలకు పెన్షన్ రాదు. కారుణ్య నియామక పథకం వర్తించదు. తనపై ఆధారపడిన కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వరు. రిటైరైతే పెన్షనరి బెనిఫిట్స్ వర్తించవు. అసలు ప్రభుత్వం దృష్టిలో స్వీపర్లు ఎలాంటి హక్కులు లేకుండా ఇచ్చింది పుచ్చుకునే నెల జీతగాళ్ళు మాత్రమే. ఏ విధమైన సౌకర్యాలు లేకపోయినా, అనేక ఇబ్బందులు ఉన్నా భవిష్యత్తులో తమకు రెగ్యులర్ స్కేలు వస్తుందనే ఒకే





ఒక ఆశతో మాత్రమే వారు పని చేస్తున్నారు. వీరిలో చాలామంది బడుగు బలహీన వర్గాలకు చెందినవారే. వారిలోనూ చాలామంది దివ్యాంగులు ఉన్నారు. పంటి బిగువున బాధలను భరిస్తూ ఉద్యోగంలో కొనసాగుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వీపర్లు రోజుకు నాలుగు గంటలు మాత్రమే పనిచేయాలి. ఆ తర్వాత వారు మరేదైనా పార్ట్ టైం పని చేసుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం. పార్ట్ టైం పనులు ఎక్కడ దొరుకుతాయి? పార్ట్ టైం ఉద్యోగం చేసే సంస్కృతి, ఆ పని విధానం మన దగ్గర ఉందా? అయినా, వారు పేరుకే పార్ట్ టైం ఉద్యోగులు పని మాత్రం ఫుల్ టైం చేయాల్సిందే. వారితో మూడు, నాలుగు దశాబ్దాల నుంచి అరకొర జీతాలు చెల్లిస్తూ స్వీపర్లతో గొడ్డుచాకిరీ చేయిస్తున్నారు. 1993 నవంబర్ 25 నాటికి 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, అటెండర్లుగా నియమించాలని 22 ఫిబ్రవరి, 1994న ఉమ్మడి రాష్ట్రంలో 212 జీవో జారీ అయింది. ఈ జీవో ప్రకారం రెగ్యులర్ స్కేల్ పొందడానికి అర్హత కల్గిన స్వీపర్లు వెయ్యి మందికి పైగానే వివిధ జిల్లాల్లో ఉన్నారు. జీవో జారీ అయి మూడు దశాబ్దాల పుణ్యకాలం గడిచినా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. జీవో జారీ అయ్యేనాటికి నిర్ణీత సర్వీసును పూర్తి చేయలేదు అనే సాకుతో తెలంగాణాలోని పార్ట్ టైం స్వీపర్లను పక్కన పెట్టేశారు. ఆంధ్ర ప్రాంతంలోని పార్ట్ టైమ్ స్వీపర్లను మాత్రమే క్రమబద్ధీకరించినట్లు అప్పట్లో ఆరోపణలు ఉన్నాయి. ఓ వైపు వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు లేరు. కనీసం గంట కొట్టే దిక్కులేక పాఠశాలలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. హెడ్మాస్టర్లు, టీచర్లే గంట కొట్టే దుస్థితి రాష్ట్రంలోని వందలాది స్కూళ్లలో ఉంది. మరో వైపు స్వీపర్లను మాత్రం అటెండర్లుగా నియామకం చేయడం లేదు. ఇంత అన్యాయం మరెక్కడైనా ఉంటుందా? పైగా, స్వీపర్లకు అటెండర్లుగా నియమించడానికి అదనపు గ్రాంటు అవసరమే లేదు. ఖాళీ అటెండర్ పోస్టులకు కూడా ప్రభుత్వం ఏటా బడ్జెట్‌లోనే జీతాల గ్రాంటు కేటాయిస్తుంది కాబట్టి, ఆ గ్రాంటు నుంచే వేతనాలు చెల్లించవచ్చు. అదనంగా ఒక్క నయా పైసా భారం పడకుండా స్వీపర్లను ఆదుకునే వీలున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం స్వీపర్లకు అంతులేని ఆవేదన కలిగిస్తోంది. యూనివర్సిటీ విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఆర్థికంగా భారమైనా, కోర్టు తీర్పులు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించిన గత ప్రభుత్వం, చిరుద్యోగులైన స్వీపర్ల గోడు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాదు. వీరి రెగ్యులరైజేషన్ కోసం ఎలాంటి అడ్డంకులు లేక పోయినా పార్ట్ టైం స్వీపర్ల పట్ల కనికరం చూపించలేదు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు 2023 మే 17వ తేదీన ఆర్సీ నం.176/ఈఎస్ఎస్టీ1/2022 ఉత్తర్వుల ద్వారా రాష్ట్రంలోని స్థానిక సంస్థలు, ప్రభుత్వం పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్ల వివరాలతో కూడిన సమాచారాన్ని పంపాలని ఆదేశించారు. అయినప్పటికీ తదుపరి చర్యలు మృగ్యమయ్యాయి.

పాఠశాలల్లో స్వీపర్లు 30, 40 ఏండ్ల నుంచి పని చేస్తున్నారు. రిటైర్‌మెంట్ సమీపిస్తున్నా ఉద్యోగ భద్రత కరువైందని వాపోతున్నారు. 2018 ముందు వరకు స్వీపర్లు పాఠశాలల్లో రెండు పూటలా(ఉదయం నుంచి సాయంత్రం వరకు) విధులు నిర్వహించేవారు. ప్రధానోపాధ్యాయులు రెండు పూటలా హాజరు వేసేవారు. దీంతో కొందరు స్వీపర్లు ఫుల్ టైం పని చేస్తున్న పాఠశాల నుంచి సర్వీస్ ధ్రువ పత్రాలు తీసుకుని సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో కోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్న కొన్ని జిల్లాల్లోని స్వీపర్లను ప్రభుత్వం రెగ్యులర్ చేసి రెగ్యులర్ స్కేల్ వర్తింప జేస్తూ నెలకు రూ.27 వేల వేతనం పొందుతున్నారు. కోర్టుకు వెళ్లని వారికి రెగ్యులర్ స్కేలు వర్తింపజేయలేదు. సర్వీసు ధ్రువ పత్రాలను ఇచ్చిన ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం సోకాజు నోటీసులు జారీ చేసింది. ఎవరు కూడా సర్వీసు ధ్రువ పత్రాలను స్వీపర్లకు ఇవ్వవద్దని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రధానోపాధ్యాయులు ఎవరు కూడా సర్వీసు ధ్రువపత్రాలను స్వీపర్లకు ఇవ్వడం లేదు. దీంతో మిగిలిన వారు కోర్టుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. 2018 అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వీపర్లను పార్ట్‌టైం ఉద్యోగులుగా గుర్తిస్తూ మధ్యాహ్నం 12 గంటల వరకు పాఠశాలల్లో పనులను చేయించుకోవాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో స్వీపర్లు పాఠశాలల్లో రోజంతా పనిచేసినా కేవలం మధ్యాహ్నం 12 గంటల వరకే గుర్తిస్తున్నారు. ఒక్కపూట మాత్రమే హాజరు వేస్తున్నారు. పార్ట్‌టైం సిబ్బంది అయినందున రెగ్యులరైజ్‌కు అర్హులు కారనే సాంకేతిక కారణాలను చూపి ప్రభుత్వం స్వీపర్లను రెగ్యులరైజ్ చేయకుండా సాకులు చెబుతోంది. స్వీపర్లలో కొందరు వారి తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా ఇదే పని చేస్తున్నారు. స్వరాష్ట్రం ఏర్పడినా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగ సంఘాలు తమ సమస్యల పట్ల చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని స్వీపర్లు ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగుల డిమాండ్‌ను ప్రభుత్వం ముందు పెట్టి ప్రజల మద్దతు పొందుతున్న సంఘాలు తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం లేదని వాపోతున్నారు. గత్యంతరం లేక 50 రోజులకు పైగా రెగ్యులర్ స్కేల్ వర్తింపజేయాలని జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజానికి జిల్లాల్లో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను స్వీపర్లకు రెగ్యులర్ స్కేలు మంజూరుతో భర్తీ చేస్తే సగం సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అటెండర్లు లేని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పోస్టులు శాంక్షన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఇక 212 జీవో పరిధిలో లేని స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరుకు అవసరమైతే జీవోను సవరించి అయినా సమస్యను పరిష్కరించాలి. అయితే ఇది ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకుంటేనే సాధ్యమవుతుంది. ఈ చర్యతో ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ల కొరత కూడా తీరుతుంది. అలాగే ఎలాంటి పెన్షన్, ఇతర బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఉద్యోగ విరమణ చేయించి ఖాళీ చేతులతో ఇంటికి పంపించిన స్వీపర్లపై కాస్తయినా కనికరం చూపి వారికి ఆర్థిక సహాయం చేయాలి. ఇప్పటికైనా వారి సమస్య పరిష్కారానికి ఉద్యోగ సంఘాలు చొరవ తీసుకోని వారికి అండగా నిలచి సమస్యను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళాలి. రాష్ట్రంలో వీఆర్ఏలకు రెగ్యులర్ స్కేల్, ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసి ఆ కుటుంబాల్లో వెలుగులు నింపిన గత ప్రభుత్వం తమ దయనీయ స్థితిని పట్టించుకోలేదు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా మానవీయ కోణంలో, సానుభూతితో పరిశీలించాలి. పార్ట్ టైం స్వీపర్లకు సత్వరం రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

### ఇల్లు గడవడమే కష్టంగా ఉంది

**జంగిటి రాములు, దివ్యాంగుడు, స్వీపర్, నంగునూరు**

ప్రభుత్వం ఇచ్చే రూ.5,200 లతో ఇల్లు గడవడమే కష్టంగా ఉంది. ఇంత వరకు సొంత ఇల్లు కట్టుకోలేదు. పిల్లల పెళ్లిళ్లు చేసేందుకు డబ్బులు లేని దీనావస్థలో ఉన్నాం. మాలో ఎక్కువ మంది దళితులు, బలహీన వర్గాల వారే ఉన్నారు. వికలాంగులు ఉన్నారు. అందుకే మా గోడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యల పరిష్కారం కోసం ఒక్కసారి హైద్రాబాద్‌కు వెళ్లి వస్తే నెల జీతం ఖర్చయిపోతుంది. సీఎం రేవంత్ రెడ్డి దయతలచి రెగ్యులర్ చేయాలి.

### పార్ట్‌టైం ఉద్యోగులుగా గుర్తించడం సరికాదు

**కట్కూరి యాదగిరి, దివ్యాంగుడు, స్వీపర్, ఖాతా**


రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు పూటలా 2018 వరకు 25 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేశాం. వెట్టిచాకిరీ చేయించుకుని రిటైర్‌మెంట్ దశలో రెగ్యులర్ చేయాల్సి వస్తుందని పార్ట్ టైం సిబ్బందిగా ముద్ర వేయడం న్యాయం కాదు. రోజుకు కేవలం రూ.150 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దినసరి కూలీలకు కూడా రూ.400 నుంచి 600 చెల్లిస్తున్నారు.



# శ్రీరాముడు ప్రపంచానికే ఆదర్శనీయుడు

**రఘునందన రావు, మెదక్ ఎంపీ**

**నంగునూరు, మే 11 ప్రజాక్షేత్రం** శ్రీరాముడు యావత్ ప్రపంచానికే ఆదర్శ పూజనీయుడని మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో దేవుని నర్మెటగా ప్రసిద్ధి చెందిన నర్మెట గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ళబండి వెంకటరమణాచారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీకి స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఎంపీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం అర్చకులు ఎంపీకి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు మానవునిగా జన్మించి ఉత్తమమైన మానవ, కుటుంబ విలువలు పాటించాడని తెలిపారు. పెద్దల పట్ల గౌరవంతో మెదిలి లోకానికి ఆదర్శప్రాయుడైన పాలకుడిగా మిగిలారన్నారు. తండ్రి మాట జవ దాటకుండా, గురువుల మాట గౌరవించి రాక్షస సంహారం చేసి దేవునిగా నిలిచాడని చెప్పారు. రామాయణం కుటుంబ విలువలతో పాటు, అన్నదమ్ముల అనుబంధం తెలుపుతుందని చెప్పారు. నాడు సీతమ్మ కన్నీళ్లు రావణ సంహారానికి కారణమైందన్నారు. నేడు పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో నుదుటి సింధూరాన్ని కోల్పోయిన 26 మంది మహిళల కన్నీరు ఉగ్రవాదం నిర్మూలనకు కారణమవుతుందని చెప్పారు. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత సైన్యం పాకిస్తాన్ ముష్కరులకు సరైన గుణపాఠం చెబుతుందని పేర్కొన్నారు. నర్మెట లోని శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మండల అధ్యక్షుడు. వెంకట్రామిరెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, బీజేపీ నాయకులు వాసరి యాదమల్లు, పరకాల తిరుపతిరెడ్డి, చౌడుచర్ల వెంకటరామిరెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి, కరుణాకర్, తిరుపతి రెడ్డి, రజనీకర్ రెడ్డి, కిషోర్, ఎల్లయ్య, అనిల్, నరేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పుప్పాల నారాయణ, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్లపురం శ్రీనివాస్, నాయిని రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి వెంకట రమణాచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ రఘునందన్ రావును సన్మానించారు.





# ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.

- **మ్యాక్స్ ఐ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్, బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి వారి సౌజన్యంతో బిగ్ టివి ఆధ్వర్యంలో నిర్వాహణ.**
- **గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం.**

**దుబ్బాక ప్రజాక్షేత్రం మే 11 న్యూస్**

క్బర్ పేట భూంపల్లి మండలంలోని పోతారెడ్డి పేట గ్రామంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర NRI కన్వీనర్ మద్దుల గాల్ రెడ్డి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ బిగ్ టివి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్ మరియు బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి గారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో పేషెంట్లు వచ్చి వారి యొక్క కంటి సమస్యలను డాక్టర్లు చూపించుకోవడం జరిగిందని తెలిపారు. అవసరమైన పేషెంట్లకు కంటి అద్దాలు, ఐ డ్రాప్స్ తక్షణమే అందజేయడం జరిగిందని తెలిపారు. 12 మంది పేషెంట్లకు ఆపరేషన్ అవసరం పడుతుందని వారికి కామారెడ్డి లోని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్ లో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు తెలిపారని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా మండలంలో మరిన్ని ఉచిత మెగా క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరీ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవర మైపాల్ యాదవ్, ఎర్రోళ్ల బాల్ నర్సు, మహమ్మద్ హైమద్,మ్యాదరి కిషోర్, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ మధు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేర్ పల్లి తరుణ్, పెద్ద ఎత్తున పేషెంట్లు పాల్గొన్నారు.

# సిద్ధిపేట జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు గా మేడిచెల్మి మహేందర్ ఎన్నిక

**ప్రజాక్షేత్రం న్యూస్ మే 11**సిద్ధిపేట జిల్లా ధూళిమిట్ట మండలం బైరాన్ పల్లి గ్రామానికి చెందిన మెడిచెల్మి మహేందర్ ని నేషనల్ రైట్స్ మూమెంట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మెడిచెల్మి మహేందర్ మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన నేషనల్ చైర్మన్ ఎంపీ రాజేష్ కన్నా, ఆచార్య, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సోహెల్ ఖాన్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మానవ హక్కుల గురించి చాలా వెనుకబడి ఉన్నారు. అందుకే త్వరలో అన్ని జిల్లాలో పర్యటించి మానవ హక్కుల గురించి అందరికీ తెలిసేలా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా



ప్రజలలో మానవ హక్కుల గురించి చైతన్యం తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.






# మహాసభ సందర్భంగా సీపీఐ భారీ ర్యాలీ

**నంగునూరు, ప్రజాక్షేత్రం:**

భారత కమ్యూనిస్టు పార్టీ CPI ఆకునూరు గ్రామ శాఖ 5వ మహాసభ సందర్భంగా గ్రామ అంగడి బజార్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. కచ్చిరు చౌరస్తా వద్ద సిపిఐ జెండాను జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ ఆవిష్కరించారు. అనంతరం గౌడ కమ్యూనిటీ హాల్ లో జరిగిన మహాసభకు జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి అందె అశోక్ అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్ నూతన కమిటీ ఎన్నిక చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పరమ శేకర్, బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, నంగి అనిల్, నంగి సత్తయ్య, కడుదూరి పుల్లారెడ్డి, బోయిని మల్లేషం,మీణుగు బాలరాజు, అమరగొండ నర్సింహులు, దొమ్మాట వినయ్, గ్రామ సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.





# శ్రీ కృష్ణ న్యూరో మల్టిస్పెల్టీ సూపర్ హాస్పిటల్ ప్రారంభం

**మాజీ మున్సిపాలిటీ చైర్మన్ యన్ సి రాజమౌళి**

**ప్రజాక్షేత్రం గజ్వేల్ టౌన్ :**గజ్వేల్ నియోజకవర్గంలోని సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్రాజ్ పల్లి రోడ్లో కోలాభిరామ్ గార్డెన్ ఎదురుగా శ్రీకృష్ణ న్యూరో మల్టీ స్పెషల్టి హాస్పిటల్ డాక్టర్. శ్రీ కృష్ణ న్యూరో ఆధ్వర్యంలో హాస్పిటల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ యన్ సి రాజమౌళి హాజరై వారి చేతిలో మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలోనీ ప్రజలు ఎంతో అదృష్టవంతులని ప్రభుత్వ ఆసుపత్రులకు దీటుగా శ్రీ కృష్ణ మల్టీస్పెషల్టి న్యూరో హాస్పిటల్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హాస్పిటల్ స్పెషాలిటీలో ప్రత్యేకత అత్యాధునికమైనవైద్యం అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా తరచుగా తలనొప్పి రావడం జ్ఞాపకశక్తి కోల్పోవడం నిద్ర సరిగా పట్టకపోవడంకంటి సమస్యలు అవయవాల బలహీనత వంటి రోగాలకు శ్రీ కృష్ణ న్యూరో మల్టిస్పెషల్టీ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలోయం. రవి టి తిరుపతి పి. వెంకటేశ్వర్లు జి దిలీప్ కుమార్ ఆర్ బాల ముత్యాం ఎస్. గిరి ఎస్. యాదగిరి సంపత్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మునిగడప ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు విజయవంతం

- **ప్రధానోపాధ్యాయులు సమాలేటి శ్యామల**
- **విద్యార్థులకు విలువలను నేర్పే ఈ సమ్మర్ క్యాంప్ ఉద్దేశం**

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే:11** జగదేవపూర్ మండల పరిధిలోని మునిగడప ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమాలేటి శ్యామల తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాసార్ల కనకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు సహకరించాలని సమ్మర్ క్యాంపులో నేర్చుకున్న నైపుణ్యాలను సెలవులలో ఇంకా బాగా అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్యామల మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, మనవత, నైతిక విలువలను వెలికి తీయడమే ఈ సమ్మర్ క్యాంప్ ఉద్దేశం అని అన్నారు. సమ్మర్ క్యాంపు లో భాగంగా చిత్రలేఖనం, అందమైన చేతిరాత, పాటలు, డాన్స్, ఓరిగామి వంటి అంశాలపై విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధాన చేయడం జరిగింది చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు సిహెచ్. వెంకటరామిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచంద్రం, టిపిటిఎఫ్ నాయకులు ఎన్ శంకర్, ఉపాధ్యాయులు చేర్యాల కృష్ణ భగవాన్ రెడ్డి, పద్మ మరియు గ్రామస్తులు ఐలయ్య, బాలయ్య, చంద్రమౌళి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**ప్రజాక్షేత్రం చేర్యాల 11మే**

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో 30 052025 శుక్రవారం రోజున శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో నవగ్రహ మరియు నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా యజ్ఞము లో పాల్గొనే దంపతులు తమరి యొక్క పేరును నమోదు చేసుకోవాలి .దేవాలయంలోనే యజ్ఞానికి కావలసిన పూజా సామాగ్రి ఇవ్వడం జరుగుతుంది. యజ్ఞంలో పాల్గొనే దంపతులు ఒక వెయ్యి నూట పదఆరు రూపాయలు చెల్లించి దంపతులు తమరి యొక్క పేరు నమోదు చేసుకోవాల్సిందిగా మనవి. తొందరగా నమోదు చేసుకోవాలని ప్రార్థన. ఈ యొక్క కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కొంగర గిరిధర్ పిలుపునిచ్చారు భక్త జనం బృందం



# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**ప్రజాక్షేత్రం చేర్యాల:** మండలంలోని వీరన్నపేట గ్రామంలోవెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఆలయ నిర్వాహకులు మొగుళ్ళ సుధాకర్ రెడ్డి నందిత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల పర్వంలో వైష్ణవ పాంచరాత్రాగమశాస్త్రానుసారం నిర్వహించిన లక్ష్మీ నరసింహుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తజనం భక్తి పారవశ్యంతో పులకించారు. సుధాకర్ రెడ్డి నందిత దంపతులు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. గజవాహనరూఢుడై పెళ్లికొడుకుగా ముస్తాబైన నరసింహుడిని, రత్న ఖచిత స్వర్ణాభరణాలు ధరించి ముత్యాల పల్లకిలో వేంచేసిన వధువు క్షీర సముద్ర తనయ లక్ష్మీ అమ్మవారిని కళ్యాణ మండపంలో ఆసీనులు చేసి ఆలయ అర్చకులు ధనుంజయ్ శర్మ, గ్రామ పురోహితులు మరుమాముల నటరాజ శర్మ,పవన్ శర్మ, సంపత్ ఆచార్య అర్చక పండిత బృందం పాంచరాత్రాగమశాస్త్రానుసారం కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం తలంబ్ర ధారణ ఘట్టం సాగింది. స్వామివారి కల్యాణ ఘట్టాన్ని వీక్షించిన భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అర్చక బృందం కళ్యాణమూర్తులైన లక్ష్మీనరసింహులకు మంగళ నీరాజనాలు, ఆశీర్వచనాలు అందించాక మాడవీధుల్లో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. కళ్యాణోత్సవంతో ఒకటైన స్వామి అమ్మవార్లు ప్రసన్నమూర్తులై భక్తులకు తమ దర్శనంతో అనుగ్రహించారు. తిరువీధుల్లో ఊరేగాక స్వామి అమ్మవారు తిరిగి ఆలయం చేరుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున స్వీకరించారు.





# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన .ఎంపీ రఘునందన్ రావు.!!

**ప్రజాక్షేత్రం :** బిజెపి నాయకులు మార్కండేయులు తల్లి ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి వేణుగోపాల్,బీజేపీ టౌన్ అధ్యక్షులు కసనాగొట్టు సంతోష్ , బాసంగారి వెంకట్ , సిద్దిపేట రూలర్ అధ్యక్షులు అన్నారం సురేష్, కొమ్ము భాను, బొడ్డు సునిల్, తాటికొండ శ్రీనివాస్, శ్రీకాంత్ మహిళా నాయకులు పద్మ,రాధిక బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# చరణ్ మైనపు విగ్రహం లాంచ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మైనపు విగ్రహం లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆవిష్కరించారు. ఈ ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ, రామ్ చరణ్ దంపతులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వీరు 4 రోజుల క్రితమే లండన్ చేరుకున్నారు. విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా లండన్‌లో చరణ్ ఫ్యాన్స్ సందడి చేశారు. చిరంజీవి, రామ్ చరణ్‌లతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. చరణ్ మైనపు విగ్రహం లాంచ్ కావడంతో ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా విషెష్ చెబుతున్నారు. ఎంతో గౌరవం, గర్వంగా భావించే ఈ జాబితాలో చరణ్ చేరడంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ విగ్రహాన్ని త్వరలోనే సింగపూర్ టుస్సాడ్స్ మ్యూజియంకు తరలిస్తారు. శాశ్వతంగా అక్కడే ప్రదర్శనకు ఉంచుతారు. అంతర్జాతీయంగా వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖుల మైనపు విగ్రహాలను లండన్‌లోని మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో ఉంచుతారు. ఇప్పటికే



ఇండియాకు చెందిన ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలను ఈ మ్యూజియంలో ఏర్పాటు చేశారు. టాలీవుడ్ నుంచి సూపర్ స్టార్ మహేష్ బాబు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రెబల్ స్టార్ ప్రభాస్ విగ్రహాలను టుస్సాడ్స్‌లో ఏర్పాటు చేశారు. తాజాగా ఈ లిస్ట్‌లో చరణ్ చేరిపోయారు.

# రీ రిలీజ్‌లోనూ అదే జోరు





మెగాస్టార్ చిరంజీవి, అతిలోక సుందరి శ్రీదేవి ఎవర్ గ్రీన్ క్లాసికల్ హిట్ మూవీ జగదేకవీరుడు అతిలోక సుందరి విడుదలై 35 ఏళ్లు పూర్తైన దానికున్న క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. టాలీవుడ్ నుంచి వచ్చి అతి పెద్ద సక్సెస్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన చిత్రం 'జగదేకవీరుడు అతిలోక సుందరి'. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిన సినిమా ఇది. 1990వ సంవత్సరం మే నెల 9వ తేదీన విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనమే. వైజయంతీ మూవీస్ అధునాతన టెక్నాలజీతో సినిమాను అప్‌గ్రేడ్ చేసి 2D అండ్ 3D ఫార్మాట్లలో విడుదల చేసి మళ్లీ ఇప్పుడు కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చేసింది. టీవీలలో ఈ మూవీ చాలా సార్లు ప్రసారం అయిన వెండితెరపై చూసేందుకు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిని చూపారు. ఈ క్రమంలో తొలిరోజు ఈ చిత్రానికి బాక్సాఫీస్ దగ్గర కళ్లు చెదిరే విధంగా రూ.1.75 ఓపెనింగ్స్ వచ్చినట్లు మేకర్స్ తెలియజేశారు .రీ రిలీజ్‌లో కూడా ఈ మూవీ మంచి వసూళ్లు రాబట్టడం గ్రేట్ అని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# తనను పెళ్లి చేసుకుంటే కెరీర్ నాశనం అవుద్దన్నా



బాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ కరీనా కపూర్, సైఫ్‌ను పెళ్లి చేసుకోవద్దని చెప్పిన వ్యక్తులను ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకుంది. నటుడు సైఫ్ అలీఖాన్‌ను వివాహం చేసుకుంటే తన కెరీర్ నాశనం అవుతుందని చాలా మంది హెచ్చరించినట్లు చెప్పింది. ఎంతో మంది తనను పెళ్లి చేసుకోకండి మీ కెరీర్ ముగిసిపోతుంది అని అన్నారని కరీనా కపూర్ తెలిపింది. ఎంతో మంది అనేకం చెప్పినప్పటికీ.. ధైర్యం కోల్పోలేదని. సరే, నా కెరీర్ ముగిసిపోతే అలాగే జరగాలి అని గట్టిగా వారికి వార్నింగ్ ఇచ్చినట్లు చెప్పుకొచ్చింది. వివాహం తర్వాత, పిల్లలు పుట్టిన తర్వాత కూడా ఎక్కువ పనిచేశానని వెల్లడించింది. విజయం సవాళ్లను ఎదుర్కోవడంలో తనను తాను నమ్ముకోవడంలో ఉన్నదని చెప్పింది. తన ఆత్మవిశ్వాసం కరీనాను చిత్ర పరిశ్రమలో ఆమె నిరంతర ప్రధాన నటి హోదా వెనుక ప్రధాన అంశంగా మార్చాయి. ప్రస్తుతం కరీనా కపూర్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# తెరపైకి క్రేజీ కలయిక





'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో నటుడు విక్టరీ వెంకటేశ్ భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ చిత్రం దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా తర్వాత తదుపరి సినిమా విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు వెంకీ. ఇప్పటికే పలు కథలు విన్న ఆయన, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి పని చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. చాలా కాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతుండగా, తాజాగా ఇది ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇటీవలే వెంకటేశ్‌తో కలిసి కథా చర్చలు జరిపినట్లు సమాచారం. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది చివరిలో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

# బాడీ షేమింగ్‌పై నోరు విప్పిన అనన్య

బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే లైగర్ సినిమాతో టాలీవుడ్ సినీ పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చింది. విజయ్ దేవరకొండ సరసన నటించి ఈ అమ్మడు మంచి మార్కులే కొట్టేసింది. కానీ ఈ మూవీ ప్రేక్షకుల్ని అంతగా ఆకట్టుకోలేకపోయింది. తర్వాత హిందీ చిత్రాల్లో నటించి జనాల మెప్పు పొందింది. ఇకపోతే తాజాగా అనన్య పాండే ఎదుర్కొన్న బాడీ షేమింగ్ గురించి సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. " 3 నుంచి 10 సంవత్సరాల వరకు నేను పుట్టినరోజు పార్టీలలో నృత్యం చేయడానికి ఇష్టపడేదాన్ని. కానీ నా టీనేజ్‌లో నా లుక్స్ గురించి పలువురు మాట్లాడటం వినడం ప్రారంభించారు. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టినప్పుడు కూడా ఈ అవమానాలు అదృశ్యం కాలేదు. నా మొదటి చిత్రంలో నేను నిజంగా నా శరీరంతో ఇబ్బంది పడ్డా. ఆ మూవీకి తగ్గట్లు నా బాడీ లేదు. నా శరీరంతో నేను నిజంగా సంతోషంగా లేనంటూ" షాకింగ్ కామెంట్స్ చేసింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330